***RELEASED FROM***

***CPI(M) State Office***

H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

**ప్రచురణార్థం/ ప్రసారార్థం:**

**విజయవాడ,**
**తేది : 5 డిసెంబర్, 2020.**

## 8వ తేదీ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

3 నూతన వ్యవసాయ చట్టాలకు, కేంద్ర విద్యుత్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాపితంగా అఖిలభారత రైతు సంఘాల కార్యాచరణ కమిటీ 8వ తేదీన భారత్ బంద్‌కు ఇచ్చిన పిలుపుకు వామపక్ష పార్టీలు పూర్తి మద్దతుని ప్రకటిస్తున్నాయి. ఈ బంద్‌ను జయప్రదం చేయాలని వర్తక, వాణిజ్య, వ్యాపార సంస్థలకు, సంఘాలకు ఇతర ప్రజానీకానికి వామపక్షాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

దేశవ్యాపితంగా గత కొద్ది నెలలుగా రైతాంగం పెద్ద ఎత్తున చేస్తున్న ఉద్యమానికి వామపక్ష పార్టీలు పూర్తి సంఘీభావాన్ని ప్రకటిస్తున్నాయి.

విపరీతమైన చలిని, ప్రభుత్వం నిర్బంధాన్ని సైతం లెక్క చేయకుండా రైతాంగం చేస్తున్న న్యాయమైన ఉద్యమానికి వ్యతిరేకంగా ఆర్ఎస్ఎస్, బిజెపి చేస్తున్న దుష్ప్రచారాన్ని వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

3 చట్టాలకు వ్యతిరేకంగా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు శాసనసభలో తీర్మానం చేసినా దేశవ్యాపితంగా రైతాంగం తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తున్నా పరిగణలోనికి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం గర్హనీయం. కేంద్రం ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా రైతుల న్యాయమైన కోర్కెలను అంగీకరించాలని వామపక్షాలు కోరుతున్నాయి.

ఆహార భద్రతకోసం మరియు విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ పోరాటానికి అన్ని రాజకీయ పార్టీలు బలపర్చాలని అందులో భాగంగా 8వ తేదీ బంద్‌కు మద్దతు ప్రకటించాలని వామపక్షాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

| | | |
|---|---|---|
| Ramakrishna | | సం/- |
| **(కె.రామకృష్ణ)** | **(పెనుమల్లి మధు)** | **(వై.సాంబశివరావు)** |
| సిపిఐ | సిపిఐ(యం) | సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| J. Kishore Babu | | సం/- |
| **(జాస్తి కిషోర్‌బాబు)** | **(కాటం నాగభూషణం)** | **(బి.బంగార్‌రావ్)** |
| సిపిఐ(యంఎల్) | యంసిపిఐ(యు) | సిపిఐ(యంఎల్) లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| Ch. Venkateswarlu | | | |
| **(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)** | **(బి.ఎస్. అమర్‌నాథ్)** | **(పి.వి.సుందరరామరాజు)** | **(జానకి రాములు)** |
| సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | యస్‌యుసిఐ(సి) | ఫార్వర్డ్‌బ్లాక్ | రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |